విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189


TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల బుధవారం 23 ఏప్రిల్ 2025 పేజీలు : 8 వేల : 2.00

# ఉగ్రముకలను వదిలిపెట్టం

## ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రధాని నరేంద్ర మోదీ



**మన వార్త** పహల్గామ్‌లో ఉగ్రదాడిని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, వివిధ పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించారు. అమాయకులైన పౌరులు, పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమని 'ఎక్స్' వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. 'పహల్గాం ఉగ్రదాడి దిగ్భ్రాంతికరం. ఇదొక క్రూరమైన, అమానవీయ చర్య. అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకోవడం భయానకం. ఇది క్షమించరానిది. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాన'ని రాష్ట్రపతి పేర్కొన్నారు. అత్యంత హేయమైన ఉగ్రదాడి వెనుక ఉన్నవారిని చట్టం ముందుకు తీసుకొస్తామని, వారిని వదిలిపెట్టబోమని ప్రధాని స్పష్టం చేశారు.

# స్వర్ణగీరీశున్ని దివ్య విమాన రథోత్సవం



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

కలియుగ ప్రత్యక్ష దైవమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో నేటి ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణాచార్యులు తెలిపారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తులు తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం స్వర్ణగిరీశున్ని దివ్య విమాన రథోత్సవం భక్తుల గోవింద నామాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులను సమర్పించగా శ్రీవారిని భక్తులు నయనానంద కరంగా దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## కశ్మీరు లోయలో ఉగ్రవాదుల నరమేధం

# పర్యాటకులపై కాల్పులు




**మన వార్త** కశ్మీరు లోయలో ఉగ్రవాదులు రెచ్చిపోయారు. అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో మంగళవారం పచ్చికబయళ్లలో తిరుగుతూ ప్రకృతి అందాలను చూసి పరవశిస్తున్న పర్యాటకులపై హఠాత్తుగా దాడికి తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసారన్ ప్రాంతంలోని కొండల మధ్యనున్న మైదాన ప్రాంతంలో పర్యటిస్తున్న వారిపై పాశవిక దాడికి పాల్పడ్డారు. సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రమూకలు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. పచ్చని కొండల్లో నెత్తుటేర్లు పారించారు. ఉగ్రవాదులు జరిపిన దాడిలో అమాయక పర్యాటకుల రక్తం నేలపై చిందింది. ప్రకృతి ఒడిలో సేద తీరాలని వచ్చిన ఆ 27 మంది ఊహించని రీతిలో మృత్యు ఒడికి చేరుకున్నారు.వారి ఆనందపు కేరింతలు కాస్తా ఆర్తనాదాలుగా మారి, ఆ లోయంతా విషాద ఛాయలు అలముకున్నాయి. పహల్గామ్‌లో జరిగిన భయానక ఉగ్రదాడిలో దాదాపు 27 మంది మరణించారు.మరోవైపు, కాల్పులు జరిపిన అనంతరం, బాధితులతో ఉగ్రవాదులు.. "పో.. వెళ్లి ఈ విషయం మోదీకి చెప్పు" అన్నారు. చనిపోయిన వ్యక్తి భార్యతో ఈ ఊచకోత గురించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి చెప్పమని అతను చెప్పినట్లు తెలుస్తోంది. ఈ ఉగ్రవాద చర్య వారి క్రూరత్వాన్ని విధానం ఎలా ఉందో చెబుతుంది.మరోవైపు ప్రధాని మోదీ సౌదీ పర్యటనను రద్దు చేసుకున్నట్టు తెలుస్తోంది. మోదీ సౌదీ అరేబియా పర్యటనను అర్ధాంతరంగా రద్దు చేసుకుని హఠాత్తుగా భారతదేశానికి తిరుగు పయనమయ్యారని సమాచారం అందుతుంది.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు.ఈ దాడిని అత్యంత హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. అమాయక పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు జరిపిన ఈ దాడి మానవత్వానికే మాయని మచ్చ అని ఆయన అన్నారు.అమాయక ప్రజల ప్రాణాలను బలిగొనే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాద దాడి జరగడంతో ఆయన సౌదీ అరేబియా పర్యటనను అర్ధాంతరంగా రద్దు చేసుకుని స్వదేశానికి పయనమయ్యారని తెలుస్తోంది.

# తల్లి దండ్రులను పట్టించుకోని కొడుకు..కోడలు...



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

కని , పెంచి , పెద్ద చేసి , పెళ్ళి కాగానే తల్లిదండ్రులను వదలి వేసి వెళ్ళిపోయిన కొడుకు కోడలు , తన వాటాను వచ్చే ఆస్తి పంచి ఇవ్వాలని వృద్ద తల్లిదండ్రులను మానసికంగా హింసిస్తున్న సంఘటన భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆజాద్ రోడ్ లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎలక్ట్రిసిటీ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ లో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న బండారు శ్రీనివాస్ రావు , తనని కని పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రుల బాగోగులను ఏమాత్రం పట్టించు కోకుండా , వారికి ఎలాంటి జీవన భృతి ఇవ్వకుండా , తన వాటాకు వచ్చే ఆస్థిని పంచి ఇవ్వాలని తల్లి దండ్రులను మానసికంగా హింసిస్తున్నట్లు , శ్రీనివాస్ రావు తల్లి 70 సంవత్సరాల వృద్ధురాలైన బండారు కమలమ్మ సోమవారం రోజు భువనగిరి ఆర్డీవో కు వినతి పత్రం అందజేశారు. తన పెద్ద కోడలు బండారు జయశ్రీ , యాదాద్రి భువనగిరి జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ గా విధులు నిర్వహిస్తున్నారని , తాను ప్రభుత్వ చట్టాలను గౌరవించకుండా , వయోవృద్ధులైన మమ్మల్ని మానసికంగా హింసిస్తున్నట్లు కమలమ్మ వినతి పత్రంలో పేర్కొన్నారు. భువనగిరి ఆర్డీవో వయోవృద్ధుల సంక్షేమ చట్టం - 2007 మరియు 2024 చట్టం ప్రకారం చర్యలు తీసుకొని , వయోవృద్ధుల మైన మాకు న్యాయం చేయాలని వారు ఆర్డీవో ను కోరారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## ఇంటర్ ఫలితాల్లో ఫెయిల్ మనస్థాపంతో


# ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య




నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. ఇంటర్మీడియట్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. వెలువడిన తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో ఫెయిల్ అయినందుకు అరుంధతి అనే అమ్మాయి మనస్థాపంతో ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.నారాయణలో బైపీసీ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థిని అరుంధతి. వెలువడిన ఇంటర్ ఫలితాల్లో అరుంధతి బోటనీ సబ్జెక్టులో ఫెయిల్ అయింది. దీంతో ఇంట్లో ఎవరూ లేని టైమ్ లో ఉరేసుకుంది. ఇంటర్లో ఫెయిలైన విద్యార్థులను తల్లిదండ్రులు తిట్టకుండా మనోధైర్యం నింపాలని నిపుణులు సూచిస్తున్నారు.

## ఇంటర్మీడియట్ స్టేట్ 4వ ర్యాంకు

# సాధించిన ఆకినపెల్లి లాస్య



**మన వార్త** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన అకినపెల్లి మురళి కుమార్తె ఆకినపెల్లి లాస్య నారాయణ కాలేజీ బండ్లగూడ నాగోల్ ల్లో మొదటి సంవత్సరం చదువుతుంది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఇంటర్మీడియట్ స్టేట్ 4వ ర్యాంకు సాధించడంతో పలువురు విద్యావేత్తలు, ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లాస్య తల్లిదండ్రులు మాట్లాడుతూ మా కుమార్తె మొదటినుంచి చదువుల్లో ముందుండేదని అన్నారు. లాస్య స్టేట్ 4వ ర్యాంక్ రావడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. లాస్య చదువుతున్న కాలేజీ యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపినట్టు తెలిపారు.

# నార్లాపూర్ లో మెగా వైద్య శిబిరం



**నిజాంపేట(మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 22**

నిజాంపేట మండల పరిధిలోని నార్ల పూర్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అసైన్డ్ రాష్ట్ర భూ సమితి ప్రెసిడెంట్ బైండ్ల నందు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి గ్రామ కార్యదర్శి స్రవంతి హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 200 పైగా గ్రామ ప్రజలకు బిపి, షుగర్, థైరాయిడ్,ఈసీజీ,టెస్టులు నిర్వహించి అవసరమైన వారికి చెవి ముక్కు గొంతు థైరాయిడ్ గర్భసంచి శరీర సంబందిత వ్యాధులకు గాను ఉచితంగా ఆపరేషన్ చేయించడానికి మల్లారెడ్డి హాస్పిటల్ కు రిఫర్ చేయడం జరిగిందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, బోయినిచెంద్రం,సుధాకర్, మాజీ ఎంపిటిసి సుదర్శనం, కాసమైన శ్రీశైలం,మల్లారెడ్డి హాస్పిటల్ స్టాఫ్ నర్స్ లు సోని గ్రాయత్రి ఫార్మా కరిష్మా మార్కెటింగ్ మేనేజర్ ఎండి మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల: సరస్వతీ పుత్రిక ఈ అమ్మాయి



**మల్యాల. ఏప్రిల్ 22.మన వార్త ప్రతినిధి. కుందారపు రమేష్**

మల్యాల మండలం గుడిపేట గ్రామానికి చెందిన కుసుమ అనుపమ ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి తన సత్తా చాటింది. మధ్యతరగతి కుటుంబానికి చెందిన అనుపమ చిన్నతనం నుండి చదువులో రాణించేదని, పదవ తరగతి వరకు తాటిపెల్లి గురుకులంలో చదివి 9.8తో ఉత్తీర్ణత సాధించిందని ఆమె తండ్రి కుసుమ గణేష్ తెలిపారు. ఇంజనీరింగ్ చదవడమే తన లక్ష్యమని అనుపమ అన్నారు.ఈ సందర్భంగా ఆమెకు తల్లిదండ్రులు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు, గ్రామంలోని పలువురు ఆమెను అభినందించారు.

# శ్రావణ నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరిలో గిరి ప్రదక్షణ..



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 22/ మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజు ఉదయం ఆలయ ప్రధాన ద్వారం అనంతరం స్వామివారి పాదాల వద్ద ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి శ్రవణా నక్షత్రం సందర్భంగా సుమారు 550 మంది భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నామాలను పటిస్తూ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక క్యూ లైన్ ల ద్వారా భక్తులకు దర్శన భాగ్యాన్ని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణల ఆదేశాల మేరకు ఆలయ సిబ్బంది కల్పించారు. గిరి ప్రదక్షణలో పాల్గొనుచున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా మంచినీటి సదుపాయాలు మజ్జిగ వంటివి పంపిణీ చేశారు. ఎండల దృశ భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లను ఏర్పాటు చేసినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మాకర్త మానేపల్లి రామారావు చెరవాణి ద్వారా తెలిపారు. భక్తుల దర్శనం అనంతరం స్వామివారి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులతో జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేసవి దృష్ట్యా జరిగే దొంగతనాలపై జిల్లా పోలీసుల ప్రత్యేక దృష్టి



**–జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్..**

**వేములవాడ , ఏప్రిల్ 22 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వేసవిలో పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు.ఊళ్లకు వెళ్లే వారు,ఇంటి బయట నిద్రించేవారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.వేసవి కాలంలో జరిగే చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,ప్రజలను అప్రమత్తం చేయడం జరుగుతుందని, రాత్రి వేళల్లో గ్రామాల్లో పట్టణాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేస్తున్నామని,ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోని పోలీసు వారికి సహకరించాలని సూచించారు.

# సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం వారి 8వ వార్షికోత్సవ మహాసభ



**ఆడపిల్ల (అమ్మ) ను కాపాడుకుందాం..**

**ఆర్ఎంపీ..పిఎంపి ల గుర్తింపుకై డాక్టర్ల పోరాటం**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని స్థానిక మద్ది నరసింహా రెడ్డి ఫంక్షన్ హాల్ సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో 8వ వార్షికోత్సవ మహాసభకు అధ్యక్షత వహించిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు అంబటి చెన్న కిష్టయ్య మహాసభ నిర్వహించగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పోనుగోటి హనుమంతరావు రాష్ట్ర (గౌరవాధ్యక్షులు) , జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల లక్ష్మయ్య గౌడ్ , జిల్లా ఉపాధ్యక్షురాలు డాక్టర్ సంధ్యారాణిల ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ వినాయక చౌరస్తా నుండి ఫంక్షన్ హాల్ వరకు ఆర్.ఎం.పి డాక్టర్లపై దాడులను నిరసిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , తుంగతుర్తి శాసనసభ్యులు మందుల స్యామల్ , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం వ్యవస్థాపక , జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఈనాటి మహాసభకు విచ్చేసిన పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 17 మండలాలు , 6 మున్సిపాలిటీలో గల ఆర్.ఎం.పి , పి.ఎం.పి సోదరులు సుమారు 2200 మంది గ్రామీణ వైద్యమును నమ్ముకొని మారు మూల గ్రామాలలో సైతం ప్రాథమిక వైద్యం చేయుచున్నారు. హద్దు మీరి వైద్యం చేయరాదని , చట్టానికి వ్యతిరేకంగా వైద్యం చేసి ఇబ్బందులకు గురి కావద్దని , అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే విజయం సాధించాలన్నారు. ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ గ్రామీణ వైద్యులందరికీ ప్రభుత్వ రక్షణ కల్పిస్తామని , ప్రజా పాలనలో ప్రభుత్వం ఆర్ఎంపీలకు అండగా ఉంటుందని , అసెంబ్లీ సమావేశాలలో ఆర్.ఎం.పి ల గురించి ప్రస్తావించే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని విప్ బీర్ల ఆయిలయ్య హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ అధికారికి ఈమధ్య కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమ్యూనిటీ పారా మెడికోస్ బోర్డును గతంలో జరిగినటువంటి శిక్షణ తరగతులు తిరిగి మరల నిర్వహించవలసిందిగా పారా మెడికల్ బోర్డుకు ఆదేశాలు పంపించడం జరిగింది. శిక్షణ పూర్తి చేసినటువంటి వారి లిస్ట్ మరియు ఇంకా శిక్షణ పొందు వారి లిస్టును తయారుచేసి , ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ కి ఇవ్వడం జరిగింది. గతంలో పారా మేడికోస్ శిక్షణా గురించి అప్లై చేసుకుని వారు కూడా అప్లై చేసుకోవడానికి త్వరలో మనకు ఈ ప్రభుత్వం అవకాశం ఇస్తుంది. ఈ శిక్షణ తరగతులు గత 2016 నుండి సెప్టెంబర్ వరకు జరిగిందన్నారు. గ్రామ దేవత దుర్గమ్మ , గ్రామ సింహం (శునకం) కుక్క , గ్రామ దేవుడు వైద్యుడని కొనియాడారు. రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచులుగా ఉప సర్పంచ్లుగా వార్డు నెంబర్లుగా నిలబడడానికి ముందుకు రావాలని కోరారు. ఈనాటి 8వ వార్షికోత్సవ మహా సభకు ప్రతి గ్రామీణ వైద్యుడు మరియు తోటి గ్రామీణ వైద్యులందరికి ఈరోజు జరుగుతున్న మహాసభకు తీసుకొని వచ్చి జయప్రదం చేసినందుకు అందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో శంకర్ , సుధాకర్ , నర్సింహా , క్రిష్ణ , నారాయణ , మురళి , విశ్వనాథం మరియు ఆర్.ఎం.పి , పీ.ఎం.పీ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి వొకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు



**గజ్వేల్ ఏప్రిల్ 22( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రగతి వొకేషనల్ జూనియర్ కళాశాల మార్చ్–2025 ఇంటర్ ఫలితాలలోవిద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.ప్రథమ సంవత్సరం యం. పి .హచ్ .డబ్ల్యూ గ్రూపులో మానుక జ్యోతి 485/500, వేమ ప్రణవి 482/500,సమీరాబేగం 480/500, ఫార్మా గ్రూప్ లో సుదనమైన మనోజ్ కుమార్ 478/500 ,ఎం. యల్. టి గ్రూప్ లో రుబీనా 476/500 ,సయ్యద్ ఇమ్రాన్ 476/500 ,ఈ. టి గ్రూప్ లో పి. నవీన్ 471/500, సీ. యస్ గ్రూపులో మాదగారి ప్రశాంత్ 462/500 మార్కులు సాధించారు.ద్వితీయ సంవత్సరం ఎం. యల్.టి గ్రూప్ లో కిచ్చుగారి ప్రసాద్ 960/1000 , సీ.యస్ గ్రూప్ లో దుద్దేడ పూజ 957/1000 యం. పి.హచ్.డబ్ల్యూ గ్రూప్ లో రొయ్యల అక్షయ 957/1000,వేమ అఖిల 956/1000 , ఎం. యల్.టి గ్రూప్ లో బొక్కల సుప్రియ 956/1000 ,ఫార్మా గ్రూప్ లో వెంగల కీర్తన 929/1000,ఈ.టి గ్రూప్ లో 899/1000 మార్కులు సాధించి కళాశాల టాపర్స్ గా నిలిచారు .అప్రతిహత విజయ పరంపర కొనసాగించిన ప్రగతి విద్యార్థులను,అధ్యాపకులను కళాశాల కరస్పాండెంట్ అంబాదాస్ , ప్రిన్సిపాల్ మట్టయ్య చౌదరి అభినందించారు

# భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా రైతులకు న్యాయం



**–జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే...**

**జైనూర్ ఏప్రిల్ 22, ( మన వార్త )**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని జైనూర్ మండలం గౌరీకొలంగూడ గ్రామపంచాయతీ లోని రైతు వేదికలో మండల రైతులకు భూభారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టంలో పొందుపరిచిన అంశాలు, హక్కులపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 14వ తేదీ అంబేద్కర్ 134వ జయంతి రోజున ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని ప్రారంభించిందని, ఈ చట్టంలో పొందుపరిచిన అంశాలు, హక్కుల ద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. రికార్డులలో ఏమైనా చిన్న తప్పులు ఉన్న సవరించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, ముఖ్యంగా అప్పీలు వ్యవస్థ తీసుకురావడంతో రైతులకు మంచి జరుగుతుందని అన్నారు. తహసిల్దార్ జారీ చేసిన ఆర్డర్ పై రాజస్వ మండల అధికారికి, ఆర్ డి ఓ జారీ చేసిన ఉత్తర్వులపై జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవడం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. వారసత్వ భూముల పట్టా మార్పిడి విషయంలో వారసులందరికీ నోటీసులు జారీ చేసి వారి వాంగ్మూలం ద్వారా నిర్ణీత గడువులోగా పట్టాలు పొందే అవకాశం ఉందని, ప్రతి రైతు భూభారతిలో పొందుపరిచిన అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారానికి అవకాశం ఉందని, పార్ట్ బి లో ఉన్న భూముల సమస్యలను పరిష్కరించే అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. గతంలో వి.ఆర్.ఓ./ వి ఆర్ ఏ వ్యవస్థ గ్రామాలలో ఉండేదని, గత ప్రభుత్వం ఆ వ్యవస్థలను రద్దు చేయడం ద్వారా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి లేకుండా పోయేసరికి ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రజలకు వారధిగా ఉండి సేవలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసిల్దార్ అడా బిర్మావ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలి



**–కలెక్టర్ సందీప్ కుమార్..**

**–చందుర్తి, రుద్రంగి మండలాల్లో కొనుగోలు కేంద్రాల పరిశీలన..**

**వేములవాడ , ఏప్రిల్ 22 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. చందుర్తి మండలం మల్యాల, లింగంపేట గ్రామాల్లోని ఐకేపీ ఆధ్వర్యంలో, సనుగుల గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో రుద్రంగి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్ర స్థాయిలో కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ధాన్యం విక్రయాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సరైన తేమ శాతం ఉన్న వారి ధాన్యం తూకం వేయడంలో జాప్యం చేయవద్దని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం తరలింపులో వాహనాల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన,రుద్రంగి మండలం గైదిగుట్ట తండాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు నిర్మాణం చేసుకుంటున్న ఇండ్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. దశల వారీగా ప్రభుత్వం నుంచి డబ్బులు వస్తాయని, త్వరితగతిన లబ్దిదారులు ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు.చందుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, తహసీల్దార్ శ్రీనివాస్, సీఐ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశం, డైరెక్టర్లు శంకర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది కలుగకుండా ధాన్యం సేకరించాలి,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**వేములవాడ , ఏప్రిల్ 22 (మన వార్త ప్రతినిధి నందు రావు)**యాసంగి పంట కొనుగోలు లో రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన వరి ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. మన జిల్లాలో ఇప్పటి వరకు 241 కొనుగోలు కేంద్రాలకు గాను 239 కేంద్రాల ప్రారంభం చేసి 198 కొనుగోలు కేంద్రాల నుంచి 16 వేల 22 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు.సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసిల్దార్ లు సిరిసిల్లలో అపెరల్ పార్క్ లో మరియు ఇతర చోట్ల అవసరమైన ఇంటర్మీడియట్ గోదాములను గుర్తించి ధాన్యం తరలింపు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ట్యాగ్ చేసిన రైస్ మిల్లర్లకు సామర్థ్యం ప్రకారం ధాన్యం అలాట్మెంట్ చేయాలని అన్నారు. మిల్లు అలాట్మెంట్ కాని కోనుగోలు కేంద్రాలకు సమీపంలో గల అపెరల్ పార్క్ లో ఇంటర్మీడియట్ గోదాము నందు ధాన్యం భద్రత కోసం బుక్ చేయాలని అన్నారు. రైస్ మిల్లుల సమస్య కారణంగా ఎక్కడా ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడానికి వీలు లేదని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని కలెక్టర్ సూచించారు.రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, టార్ఫాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో పెట్టుకొవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు.సిరిసిల్ల జిల్లాలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని అన్నారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద 2 లారీలను అందుబాటులో పెట్టాలని, ధాన్యం రవాణా ఎటువంటి ఇబ్బందులు ఉండవద్దని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, డిఏఓ అఫ్జలి బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, పౌర సరఫరాల శాఖ అధికారులు రజిత, వసంత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నేల సంరక్షణ మనందరి బాధ్యత..





**-ప ర్యా వ ర ణా న్ని పరిరక్షించుకుందాం...**

**-కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. రమేష్...**

**జమ్మికుంట, ఏప్రిల్ 22( మన వార్త ప్రతినిధి):**

సృష్టిలో జీవుల మనుగడకు ఆధారమైన ధరిత్రి(భూమి) ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ మరియు పీ.జి కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. రమేష్ అన్నారు. కళాశాలలో మంగళవారం రసాయన, వృక్షశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ దరిత్రి దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రోజురోజుకు సహజ వనరులు తరిగిపోతుండడంతో భూ పర్యావరణం దెబ్బతింటుందన్నారు. తద్వారా భూవాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరగడం, భూకంపాలు, సునామీలు వంటి అనేక మార్పులు సంభవిస్తున్నాయని తెలిపారు. సహజ వనరులను కాపాడుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వంటి వ్యర్థాల వాడకాన్ని తగ్గించాలన్నారు. పర్యావరణ పరిరక్షణను పెంపొందించుకోవాలన్నారు. యువత భూమి, పర్యావరణంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. వాతావరణంలో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్య నివారణకు కృషి చేయాలన్నారు. ప్రపంచ దరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకోని విద్యార్థిని, విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. ఓదెలు కుమార్, డా.రాజేంద్రం, డా. గణేష్, రాజకుమార్, డా. శ్యామల, ఉమాకిరణ్, డా. మాధవి, కిరణ్ కుమార్, డా.రవి, ఎల్. రవిందర్ మమత, డా.శ్రీనివాస్, కె. శ్రీనివాస్, ప్రశాంత్, సాయికుమార్, అరుణ్ రాజ్, అనూష, రమేష్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల ప్రభంజనం



**బూర్గంపాడు,మనవార్త**

తెలంగాణ ప్రభుత్వము ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరం 2025 ఫలితాలను మంగళవారం ప్రకటించారు. ఈ ఫలితాలలో బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు . తమకు తామే సాటి అని మరోసారి నిరూపించారు . కళాశాలలో ప్రథమ సంవత్సరానికి సంబంధించిన 68 మంది విద్యార్థులు హాజరయ్యారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 118 మంది హాజరయ్యారు. ద్వితీయ సంవత్సరం,జనరల్,ఒకేషనల్ విభాగంలో ప్రథమ స్థానం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు బైపిసి లో దుర్గ సంజన,922/1000, హెచ్ లో హెచ్.ఈసి లో 622/1000 పి.హేమలత. మేఘన 835/1000, ఎంపిసి లో ఎడారి అగస్టీన్ 849/1000,ఎం ఎల్ టి లో అనురాధ 868/1000. సి టి లో 802/1000. ప్రథమ సంవత్సరం హెచ్ ఈ సి లో అనుశ్రీ, 274/500, సీఈసీ లో రఘు 280/500, ఎం ఎల్ టి లో జ్యోతిర్మయి 447/500. సి.టీ.లో శ్రీ లక్ష్మి 424/500 , ఎంపీసీలో తేజ 410/470 జిల్లాస్థాయిలోనే ఉత్తమ ఫలితాలు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ చీన్యా అభినందించారు. కళాశాల అధ్యాపక బృందం అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.ప్రభుత్వ కళాశాలలో ఎంపీసీలో టాప్ ఎడారి అగస్టీన్,తెలంగాణ ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలు లో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎంపీసీ గ్రూప్ లో కాలేజీ టాపర్గా నిలిచిన ఎడారి అగస్టీన్మండల కేంద్రానికి చెందిన (శనార్తి తెలంగాణ) విలేకరి ఎడారి రమేష్ కుమారుడు అగస్టీన్ 849 మార్కులు ఎంపీసీ గ్రూపులో సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎస్.కె . సాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 22 (మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సుజాతనగర్ మండలం, కోమటిపల్లి గ్రామ వాస్తవ్యులు మూడ్ జామ్లా – పరుషన్ బాయి దంపతుల కుమారుడు మూడ్ చందూలాల్ – కవితల వివాహ మహోత్సవంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.సిపిఐ సుజాతనగర్ మండల కార్యదర్శి భూక్య దస్రు జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు , సుజాతనగర్ మండల సంయుక్త కార్యదర్శి కొమరి హనుమంతరావు మాజీ వార్డ్ కౌన్సిలర్ భూక్య శ్రీను పంచాయతీరాజ్ డీఈ నాగేందర్ ,మాజీ ఎంపీటీసీ మూడ్ గణేష్ , రైతు సంఘం జిల్లా నాయకులు తాళ్లూరి ధర్మారావు భూక్య శ్రీను రైతు సంఘం సుజాతనగర్ మండల అధ్యక్షులు భూక్య మదన్ సింగ్ కొర్ర లక్ష్మ ,మూడ్ భీమ్లా ,గడ్డం రాజేందర్ భాగం శశికంత్ ,భూక్య మోతిలాల్ భూక్య రవి విద్యా కమిటీ చైర్మన్ కుమారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల వద్ద ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

**నార్సింగి (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 22**

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు మెదక్ జిల్లా నార్సింగి మండలం శేరిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు, ప్రైవేట్ పాఠశాల వద్దు, ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అంటూ ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కలిసి ప్రభుత్వ పాఠశాల చేర్పించాలని కోరారు, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి సమస్యలను తెలుసుకోవాలని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటుందని, ప్రైవేట్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు 180 మంది వరకు ఉన్నారని, ఈ సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా విద్యార్థులు అందరిని కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులు కోరారు, ప్రైవేట్ పాఠశాలలో అర్హత లేని ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తారని ప్రభుత్వ పాఠశాలలో అర్హతలు ఉన్న ఉపాధ్యాయులే విద్యాబోధన చేస్తారని వారన్నారు, అలాగే ప్రభుత్వ పాఠశాలలో ఏఐ తరగతులు నిర్వహించడం జరుగుతుందని అలాగే ఉచితంగా పాఠ్యపుస్తకాలు బట్టలు మంచి పౌష్టికి ఆహారం అందిస్తున్నామనివారు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్లు తిరుపతి, వీరేందర్, ఏఏపి స్వప్న, అనురాధ, కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యాయులు, మాజీ సర్పంచులు తాళ్ల కృష్ణగౌడ్ చెప్యాల మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ చెప్యాల బాలాజీ, గ్రామస్తులు లక్ష్మీ నర్సింలు, శ్రీరామ్ భరత్, అరుణ్ యాదవ్, రమేష్ యాదవ్, కందరి శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ గల్ఫ్ ఏజెంట్లు అరెస్టు..



**-ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్..**

**ఇల్లంతకుంట ఏప్రిల్ 22 (మన వార్తా ప్రతినిధి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన రేగుల మోహన్ అతని స్నేహితుడు బోయినపల్లి కి చెందిన పోలే తిరుపతి ని కజాకిస్తాన్ దేశం పంపిస్తానని నిజమాబాద్ జిల్లా దరిపల్లి మండలం కు చెందిన బుర్ర నర్సాగౌడ్ అనే అతను మోసం చేశాడని ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా మంగళవారం రోజున నకిలీ ఏజెంట్లను అరెస్టు చేసి రిమాండ్కు తరలించామని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.వారి వివరాల ప్రకారం ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన రేగుల మోహన్ ఫిర్యాదు మేరకు గత సంవత్సరం నిజామాబాద్ జిల్లా దరిపల్లి మండలంకు చెందిన బుర్ర నర్సాగౌడ్,(50) సంవత్సరాలు అను అతడు రేగుల మోహన్ కు ఫోన్ చేసి కజకిస్తాన్ దేశానికి పంపిస్తానని ఒక్కరికి 1,లక్ష 75వేల రూపాయలు అవుతాయని చెప్పగా ఆ మొత్తాన్ని రేగుల మోహన్,అతని స్నేహితుడు బోయినపల్లి కి చెందిన పోలె తిరుపతి "ఫోన్ పే" ల ద్వారా,నగదు రూపంలో మొత్తం 3,లక్షల 55వేల రూపాయలు అప్పగించగా వారికీ నకిలీ (వీసా,ఫ్లైట్)టికెట్స్ ఇవ్వగా రేగుల మోహన్,తిరుపతి ఢిల్లీ వెళ్లగా అక్కడ వారు తెలుసుకునగా నకిలీవని తెలిసింది.అప్పటినుంచి బాధితులు ఇద్దరూ వారు కట్టిన డబ్బులు ఇవ్వమని అడగగా ఇవ్వకుండా తప్పించుకొని తిరుగుతున్నారు అని తెలియజేశారు.ఇట్టి విషయంపై ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ చేసి మంగళవారం రోజున బుర్ర నర్సా గౌడ్ ను అరెస్ట్ చేసి విచారించగా అతడు,పెద్దపెల్లి జిల్లా జూలపల్లి మండలం కుమ్మరి కుంట గ్రామానికి చెందిన నాడెం నర్సయ్య తో కలిసి అమాయక ప్రజలను మోసం చేయాలని ఉద్దేశంతో బయట దేశాలకు వీసా ఇచ్చి పంపిస్తామని వారి వద్ద నుండి డబ్బులు తీసుకుని మోసం చేసి డబ్బులు సంపాదిస్తు సంవత్సరం క్రితం రేగుల మోహన్ అనే ఫిర్యాదారుడు, బోయినపల్లి కి చెందిన పోలే తిరుపతి ఇద్దరూ కజకిస్తాన్ వెళ్లడానికి వారిని కలవగా మోహన్ వద్ద నుండి 1,75,000 పోలే తిరుపతి నుండి1,80,000 రూపాయలు తీసుకొని ఇద్దరు పంచుకొని నకిలీ వీసాలను మరియు నకిలీ ఫ్లైట్ టికెట్లను తయారు చేసి వారి ఇద్దరికీ ఇవ్వడం జరిగిందని ఒప్పుకున్నారు.వారి ఇద్దరి నుండి మొబైల్స్ స్వాదిన పరుచుకొని.ఇరువురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై శ్రీకాంత్ వాడు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఇలా ఎవరైనా అమాయక ప్రజలను విదేశాలకు పంపిస్తామని మోసం చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు.

## గురుకులంలో మెరిసిన రత్నశ్రీ



**మల్యాల. ఏప్రిల్ 22.మన వార్త ప్రతినిధి. కుందారపు రమేష్**

మల్యాల కేంద్రానికి చెందిన కొండబత్తిని రత్నశ్రీ ఇంటర్ ఎంపీసీలో 1000 మార్కులకు గాను 986 మార్కులు సాధించి తన సత్తా చాటింది. మధ్యతరగతి కుటుంబం కావడంతో ఐదవ తరగతి నుండి ఇంటర్ పూర్తయ్యే వరకు నేరెళ్లలోని గురుకుల పాఠశాలలోనే చదివించానని ఆమె తండ్రి విజయ్ తెలిపారు. భవిష్యత్తులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేయాలని ఉందని రత్నశ్రీ అన్నారు. విద్యార్థిని తల్లిదండ్రులతో పాటు, గ్రామ ప్రజలు పలువురు రత్నశ్రీ ని అభినందించారు.

## మృతురాలి కుటుంబానికి డోకూరి ప్రభాకర్ రెడ్డి ఆర్థిక సాహాయం



**22. మన వార్త ప్రతినిధి.**

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోనిసంగాయపల్లిగ్రామంలోరోజు ఉదయం తాడేం సుక్కమ్మ అనారోగ్యంతో బాధపడుతూఈరోజుఉదయం చనిపోవడం జరిగింది ఇట్టి విషయం స్థానిక నాయకుల ద్వారాతెలుసుకున్నతలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతురాలి ఆత్మకు శాంతి జరగాలని భగవంతుని ప్రార్థిస్తూ స్థానిక నాయకుల ద్వారా 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతి రెడ్డి, మాణిక్యారెడ్డి, వెంకటయ్య, రాములు, రమేష్ ,కేశవులు, శ్రీను, యాదయ్య ,నర్సిములు ,రాములు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంతో..భూ సమస్యలకు పరిష్కారం..

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భూ భారతి చట్టంతో ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని భూ సమస్యలకు పరిష్కారం లభించనున్నదని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. మంగళవారం రోజు చౌటుప్పల్ మండల కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూ భారతి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి , చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డిల తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొని భూ భారతి సదస్సులో మాట్లాడుతూ ఇకపై భూ సమస్యలు ఉండవని అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి ప్రవేశపెట్టి ఆర్ ఓ ఆర్ చట్టం తో సమస్యలకు చెక్ పెట్టనున్నది అన్నారు. ధరణిలో పరిష్కారం కానీ సమస్యలన్నీ భూభారతిలో అప్పిలు వ్యవస్థ ఉన్నందున పరిష్కారం అవుతాయన్నారు.భూ రక్షణ కొరకు ఇకపై సర్వే నెంబర్ తో పాటుగా హద్దులతో మ్యాప్ ను రూపొందించి పాస్ బుక్ లో ఉంచుతామన్నారు. కబ్జాలు , ఆక్రమణలు జరగవని , భూమికి మరింత భద్రత లభించనున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి , రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన అధికారులు



**చిన్న శంకరం పేట (మన వార్తా ప్రతినిధి నరేందర్)ఏప్రిల్ 22** చిన్న శంకరంపేట మండలం మిర్జాపల్లి తండా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎంపీడీవో దామోదర్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు పరిశీలించి కొలతలు తీసుకున్నారు, ఇండ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు తగు సూచనలు చేశారు, ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి మాణిక్యం, గృహ నిర్మాణశాఖ డిఈ యాదగిరి, ఏఈ విద్యాసాగర్ రావు, ఎంపీడీవో దామోదర్, పంచాయతీ సెక్రెటరీ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అనంతసాగర్ గ్రామంలో బి ఆర్ ఎస్ రజితోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరణ




**హసన్ పర్తి ఏప్రిల్ 22(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామం లో 27-4-2025 రోజున జరగబోయే బీఆర్ఎస్ రజితోత్సవ సభను విజయవంతం చేయాలని హసన్ పర్తి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బండి రజనీ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి వాల్పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్సి వైస్ చైర్మన్ పాడి మల్లారెడ్డి, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు మేక భగవాన్ రెడ్డి, బండ సాగర్ రెడ్డి , దొంతి సుధాకర్ రెడ్డి బూర్గుల విజయకుమార్, బండ రాజిరెడ్డి, అంబాలా రమేష్, పసునూరి బిక్షపతి, గడ్డం విద్యాసాగర్ రామంచ వినోద్ ,రామంచ కిషన్ , రామాంచ సంపత్, పొన్నాల నరేష్ దూలం పవన్ పాల్గొనడం జరిగింది.

## కార్మికుల జీతాలు ఆపిన ఏజెన్సీపై చర్యలు తీసుకుంటా కల్వకుర్తి కమిషనర్



**కల్వకుర్తి. ఏప్రిల్ 22. మన వార్త ప్రతినిధి.** కల్వకుర్తి మున్సిపాలిటీ లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు, కార్మికులకు జీతాలు ఇవ్వలేదని కార్మిక సోదరులు పాత గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన నిర్వహించారుఅవుట్ సోర్సింగ్ఉద్యోగులకు,కార్మికులకు ఆదిత్య ఎంటర్ ప్రైజెస్ ఏజెన్సీ ద్వారా జీతాలు చెల్లించే పద్ధతి ఉండటంతో మార్చి నెల జీతాలు ఏజెన్సీ ద్వారా జమ చేయాల్సి ఉంటుంది.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎక్కడా లేని ఏజెన్సీ పద్ధతి మన కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో ఉంది.ప్రతీ నెల ఆదిత్య ఏజెన్సీకి 5% అంటే దాదాపుగా 1 లక్ష 30 వేల రూపాయలు కమీషన్ ఇస్తున్నారు.అంటే ఒక సంవత్సరం దాదాపు 16 లక్షల రూపాయలు కమిషన్ ఇస్తూ వస్తున్నారు.10 సంవత్సరాల నుండి ఆదిత్య ఏజెన్సీ ద్వారా మున్సిపల్ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ సిబ్బంది కి జీతాలు ఇస్తున్నారు.ప్రతీ నెల మొదటి వారంలోగా జీతాలు చెల్లించాల్సిందికానీచెల్లించకపోవడం వల్ల సమస్యలు వచ్చాయ్.ఏజెన్సీ నిబంధల ప్రకారం మున్సిపల్ కార్యాలయం డబ్బులు ఆలస్యంఅయ్యిన,సమయానికి డబ్బులుఅందకున్న,మూడు నెలలవరకుజీతాలుఇవ్వాల్సిన బాధ్యత ఏజెన్సీకి ఉంటుంది.మార్చి నెల జీతాలు ఏజెన్సీ ద్వారా రావాలని తెలుస్తోంది.దీనిపైమున్సిపల్ కమీషనర్ వివరణ అడగగ కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ మాట్లాడుతూ ఆదిత్య ఏజెన్సీకి మొదటి వారంలోగా కార్యాలయం నుండి చెక్ అందించామని తెలిపారు.అలాగే మున్సిపల్ కార్మికులకుఈ.యస్.ఐ,ఈ.పి.ఎఫ్ ఏజెన్సీ కట్టలేదని,సరిగ్గా జమ కాలేదని కార్మికుల పిర్యాదు మేరకు ఆదిత్య ఏజెన్సీ పై చర్యలు తీసుకుంటామని తెలిపారు.జీతాలు సమయానికి చెల్లించకుండా ఆలస్యం చేసిన ఏజెన్సీ యాజమాన్యాలపై కఠిన చర్యలు ఉంటాయని,ఏప్రిల్ నెల నుంచి ఏజెన్సీ నుంచి జీతాలు ఇవ్వకుండా,నేరుగా మున్సిపల్ కార్యాలయం నుంచి ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.

## సొంత గూటికి చేరుకున్న ముదిరాజ్ సంఘం నాయకుడు శ్రీకాంత్



**నార్సింగి (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 22**
ముదిరాజ్ సంఘం నాయకుడు శ్రీకాంత్ నాలుగు రోజుల క్రితం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు, పని ఉందని పిలిపించి బిఆర్ఎస్ పార్టీ కండువా కపారని తనకు కాంగ్రెస్ అంటేనే అభిమానం అని పార్టీ కండువా కప్పిన కనీసం ఒక్క గంట సేపు కూడా పార్టీలో పని చేయలేదని, కాంగ్రెస్ అంటే అభిమానం కాబట్టి ప్రభుత్వం పేదల కోసం సంక్షేమ పథకాలు ఎన్నో చేపడం జరిగిందని అలాంటి కాంగ్రెస్ పార్టీని వదిలి బీఆర్ఎస్ పార్టీలో ఉండలేక మళ్ళీ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు శ్రీకాంత్ తెలిపారు కాంగ్రెస్ పార్టీలోకి చేరిన శ్రీకాంత్ కు జై బాబు జై భీమ్ జై సంవిధాన్ నార్సింగ్ మండల కన్వీనర్ రాజా గౌడ్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా మాజీ టెలికాం బోర్డ్ సభ్యుడు రాజేష్ మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం నాయకుడు శ్రీకాంత్ను మభ్యపెట్టి బలవంతంగా విఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పడం జరిగిందని వారు మండిపడ్డారు కాంగ్రెస్ పార్టీపై ఉన్న అభిమానం చెప్పుకోలేక మళ్ళీ కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగిందని ఆయన తెలిపారు బలవంతంగా కండువాలు కప్పడం మానుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఎన్నం రాజేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, ఫిషర్మెన్ అధ్యక్షుడు సుధాకర్, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, బాచి స్వామి, జహీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లికల్ గ్రామంలోఘనంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం



**కల్వకుర్తి.ఏప్రిల్ 22. మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి మండల పరిధిలో ని ఎల్లికల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణ మరియు గాంధీ శాంతి సందేశంగడప గడపకు వెళ్ళి వివరించే పాదయాత్రమండల నాయకులు గ్రామంలోని కార్యకర్తలతో కలిసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూల మాల వేసి అక్కడి నుంచి గ్రామంలో ప్రతి గడప గడపకు వెళ్ళి కరపత్రాలు పంచుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఏ విధంగా అణిచి వేస్తుందో వివరిస్తూ పాదయాత్ర చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా జరగని బీసీ కుల గణన చేసి అలాగే ఎస్సీ వర్గీకరణ బిల్లు ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మన కాంగ్రెస్ ప్రభుత్వానికె దక్కిందన్నారు. ఎలక్షన్లో చెప్పిన హామీలను నెరవేర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గడపగడపకు తిరిగి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి, కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మల్లె పల్లి జగన్,యువజన కాంగ్రెస్ కల్వకుర్తి మండల అధ్యక్షులు బీస బాల్ రాజు, గ్రామస్తులు మాజీ సర్పంచ్ నర్సింహ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, యువజన నాయకులు బండి సుదర్శన్ నాయకులు మధు కాంత్, జంగయ్య , శ్రీకాంత్ ,మోహన్, బాలయ్య, పవన్, బాలస్వామి, తదితరులు ఉన్నారు.

## పార్ట్ టైం అధ్యాపకులకి న్యాయం చేయాలి



**హనుమకొండ ఏప్రిల్ 22(మనవార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలలో తక్కువ వేతనాలతో ఉద్యోగ భద్రత లేకుండా శ్రమ దోపిడీకి గురవుతున్న పార్ట్ టైం అధ్యాపకులకి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కేయూ పార్ట్ టైం అధ్యాపకులు పరిపాలన భవనం ముందు వరుసగా రెండవ రోజు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి కేయూ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై. రాంబాబు మాట్లాడుతూ 15 నుండి 20 సంవత్సరాలుగా విశ్వవిద్యాలయాలలో తక్కువ వేతనాలకు పని చేస్తూ శ్రమదోపిడికి గురవుతున్న పార్ట్ టైం అధ్యాపకులకి మినిమం టైం స్కేల్ తో ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నెంబర్ 21 ని వెనుకకు తీసుకొని అధ్యాపక నియామకాలలో పార్ట్ టైం అధ్యాపకుల సర్వీసెస్ ని పరిగణలోకి తీసుకొని నియామకాలలో ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేంద్రనాయక్ మాట్లాడుతూ పార్ట్ టైమ్ అధ్యాపకుల న్యాయమైన డిమాండ్ల సాధనకి రాష్ట్రవ్యాప్తంగా పార్ట్ టైం అధ్యాపకులు ఉద్యమిస్తున్నారని తెలియజేసినారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా పార్ట్ టైమ్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరిస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు కాబట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పార్ట్ టైం అధ్యాపకుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అభిప్రాయపడినారు. ధర్నా కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకులు మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే, అంబేద్కర్, భగత్ సింగ్, స్వామి వివేకానంద, పెరియర్ రామస్వామి లాంటి ఉద్యమకారుల ఫోటోలను ప్రదర్శిస్తూ వినూత్నంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకులు డాక్టర్ దేవోజి నాయక్ డాక్టర్ బక్కి శ్రీనివాస్,డాక్టర్ భాగ్యమ్మ, డాక్టర్ మౌనిక,డాక్టర్ సద్గుణ, డాక్టర్ సుజాత,డాక్టర్ ప్రగతి, డాక్టర్ ప్రసన్న,డాక్టర్ విజయ, డాక్టర్ బిక్షపతి,డాక్టర్ దాసు, డాక్టర్ రాజన్న,డాక్టర్ హరికుమార్,డాక్టర్ సోమశేఖర్, డాక్టర్ రమేష్, డాక్టర్ మయూరి శ్రీవాత్సవ, డాక్టర్ కిరణ్ కుమార్,డాక్టర్ శ్రీధర్,డాక్టర్ శంకర్,డాక్టర్ సంజీవ్,డాక్టర్ రాజకుమార్, డాక్టర్ సురేష్, డాక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు అండగా నిలవాలి



**-కొనుగోలు కేంద్రాలలో రైతులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలి..**
**-కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి...**
**-రైతులను మిల్లర్స్ ఇబ్బందులు పెడితే సహించం...**
**-మిల్లర్లకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంను మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా సందర్శించి రైతులతో మాట్లాడారు.నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ తక్షణం తరలించాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు.అకాల వర్షాలు ఉన్నందున రైతులకు ఇబ్బందులు కలగ కూడదని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు వెంట ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుపై ముస్లింలు చేస్తున్న ఆందోళనను పరిగణలోకి తీసుకోవాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 22 ( మనవార్త ప్రతినిధి)** కేంద్ర ప్రభుత్వం ఇటీవల చేసిన వక్ఫ్ బోర్డుసవరణ బిల్లును తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ముస్లిం సోదరులు చేస్తున్న ఆందోళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని, తన నిరసనను తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్ పాల్వంచ పట్టణ పరిధిలోని షాన్బాగ్ ఫంక్షన్ హాల్లో మంగళవారం ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు.ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు శ్రీ వనమా రాఘవేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్డ్ సవరణ బిల్లు ముస్లింల సమాజ హక్కులను హరించే విధంగా ఉన్నదన్నారు. ఈ బిల్లు ఆస్తుల పరిరక్షణను నిర్వాహనను ప్రమాదంలోకి నెట్టివేస్తుంది అన్నారు. సవరణ బిల్లును తక్షణమే వెనక్కు తీసుకోవాలని దానికై ముస్లింలు చేపట్టే ఆందోళనకు మద్దతు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారి నాగేశ్వరరావు, భీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్, కాల్వ ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు ఎస్ ఏ.జాలిలు, సిపిఎం, సిపిఐ, సిపిఎంల్ ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు కమిటీ పాల్వంచ కమిటీ నాయకులు ఎస్ ఏరహ్మాన్,ఎస్ కే కాజామీయా, సయ్యద్ రషీద్, ఎండి ముర్తాజా, ఎండి మన్సూర్ అలీ, ఎస్కే గౌస్ పాషా, ఎండి గౌసుద్దీన్.

## పరీక్ష తప్పినా అధైర్య పడొద్దు –రావికంటి చంద్రశేఖర్ గుప్తా



**గజ్వేల్ ఏప్రిల్ 22 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
ఇంటర్ ఫలితాలలో మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపిన సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ గుప్త మంగళవారం జగదేవపూర్ మండల కేంద్రంలో ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ పరీక్షల్లో ఫేయిల్ అయిన విద్యార్థులెవరూ అద్రైర్యపడొద్దని నిరాశకు లోనై క్షణికావేశంలో ఎటువంటి తప్పుడునిర్ణయాలు తీసుకొవద్దని అన్నారు, పరీక్ష తప్పినంత మాత్రాన జీవితం కోల్పోయినట్టు కాదని కొత్త అవకాశాలను సృష్టించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని మరియు తల్లిదండ్రులు వారివారి పిల్లలకు మనోధైర్యాన్ని,దేశ భవిషత్తు నిర్మాణంలో విద్యార్థులు, యువతదే కీలక పాత్ర అని చిన్న చిన్న కారణాలతో వారు జీవితాన్ని చాలించి తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలించడం బాధాకరమని, పరీక్షల్లో ఫెయిలైనా జీవితంలో విజయం సాధించిన వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

## యాదవులు రాజకీయంగా ఎదగాలి



**గంభీరావుపేట ఏప్రిల్ 22 మన వార్త ప్రతినిధి**
యాదవులు రాజకీయంగా ఎదగాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ ఫిష్ యాదవ్ తెలిపారు గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామనికి చెందిన దేవేందర్ యాదవ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవలఎన్నిక కాగా మండల యాదవ సంఘం నాయకులు వారిని కలిసి శాలువాలతో సన్మానించారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ యాదవులు ఐక్యతతో ఉండాలని హక్కుల కోసం పోరాటం చేయాలని రాజకీయంగా ఎదగాలని ప్రతి గ్రామంలో యాదవులను ఐక్యతగా చేస్తానని తెలిపారు స్థానిక ఎన్నికల్లో యాదవులు సత్తా చాటాలని సంఘటితంగా పోరాటం చేయాలని అన్నారు కార్యక్రమంలో యాదవ్ నాయకులు చెవుల మల్లేశం అగ్గతి రాజు శ్రావణ్ యాదవ్ కృష్ణ కాంత్ వెంకట్ యాదవ్ మహేష్ యాదవ్ గొడుగు దేవయ్య యాదవ్ రవి యాదవ్ మల్లేశం యాదవ్ నాగరాజు యాదవ్.ఎలుక రాజు. మల్లేశం.అన్వేష్.కృష్ణమూర్తి. తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు పోషణ పక్షం పై అవగాహన సదస్సు



**గంగారావుపేట ఏప్రిల్ 22 మన వార్త ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా,గంభీరావుపేట మండల కేంద్రంలో, ఉన్నటువంటి కేజీ టు పీజీ ఆవరణలో, అంగన్వాడి సెక్టార్లు లో పోషణ పక్షంలో భాగంగా మంగళవారం రోజు వెసిడియస్ , సి డి పి ఓ ఉమారాణి, ఆధ్వర్యంలో సూపర్వైజర్,రేణుక , పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా టి.సి.డి.యన్ సీడీపి. సిడిపిఓ ఆదేశాల మేరకు గంభీరావుపేట మండల కేంద్రంలో గంచీరావుపేటు ఒకటవ రెండవ అంగన్ వాడీ సెంటర్లలో గాద్యుయేషన్ డి నిర్వహించడం జరిగింది. ఇది కార్యకములో సూపర్ వైజర్ కిణుక మాట్లాడుతూ అంగన్ కింద్రలో జరుగుతున్నటువంటి పూర్వ ప్రాథమిక విద్యా ప్రాములను గురించి తెలయజయం జరిగింది. ఇందులో భాగంగా పిల్లల యొక్క పోషక పదార్థాలు డెవలప్మెంట్ అనగా పోషక అభివృద్ధి, మానసి కాభివృద్ది భాషాభివృద్ధి, సంజీవాత్సుకత, సామాజిక అభివృద్ధి అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహంచే కాలి కమలి జరుగుతాయని తెలియ జేశారు. అంగన్వాడి సెంటర్లలో ఆట పాటల ద్వారా విద్యనందించడం జరుగుతుందని, ఇట్టి కార్యదనులతో పిల్లలపై బత్తిడి ఉండదకి శ్రీమంతాలు తెంపారు. ఇందులో భాగంగానే గర్భవతులకు అన్ని రకమైన పోషక పదార్థాలు తినాలని, వాటి వల్ల తల్లికి బిడ్డకు పోషణ అంది బాగుండాలని తెలిపారు రెండు మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అన్ని రకాల పోషక పదార్థాలు అందిస్తే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉమారాటి తో పాటు సూపర్వైజర్ రేణుక, మెడికల్ ఆఫీపర్ వేణుగోపాల్ రెడ్డి సిహెచ్ఓ, రమేష్ . ఏఎన్ఎం, ఆశాలు, గంభీరావుపేట, లింగన్నపిడు సెకార్ల టీచర్లు తల్లులు పాల్గొల్పురు.

## వడ్ల రవాణా లో జాప్యం జరగకూడదని రైతుల ధర్నా




**గంభీరావుపేట ఏప్రిల్ 22 మన వార్త ప్రతినిధి**
గంభీరావుపేట మండల కేంద్రంలోని నాయకమ్మ వడ్ల కొనుగోలు సెంటర్లో వారం రోజుల నుండి, వడ్ల కాంటాయి, బస్తాలు అక్కడే ఉండడంవల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారంటూ, ధర్నాకు దిగారు, సిద్దిపేట కామారెడ్డి ప్రధాన రహదారి అయినటువంటి రోడ్డుపైన వడ్ల బస్తాలు వేసుకొని రైతులు ఆందోళన చేపట్టారు, ఆరుకాలం పండించిన పంట కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన వారం రోజులు గడుస్తున్న, బస్తాలు మాత్రం అక్కడే ఉన్నాయని, దానికి మీరే బాధ్యులు అని అధికారులు చెప్పారని, ఒకవేళ వర్షం వస్తే పరిస్థితి ఎలా ఉంటుందని ఎవరు నష్టపోతారని ప్రశ్నించారు, స్థానిక ఎస్సై ప్రేమానందం చేరుకొని అధికారులతో మాట్లాడి రైతులకు ఇబ్బంది కలగకుండా చూస్తానని చెప్పడంతో ధర్నా విరమింప చేశారు, ఇందులో రైతులు గంట శీను రమేష్, రాజు చిలక స్వామి శంకరయ్య చిలక అంజయ్య జిల్లాల రాజయ్య తదితర రైతులు పాల్గొన్నారు

## భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ రికార్డుల్లో తప్పులను సవరించుకునే అవకాశం



**హనుమకొండ ఏప్రిల్ 22(మనవార్త ప్రతినిధి):**
రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ రికార్డుల్లోని తప్పులను సవరించుకునే అవకాశం లభించిందని,ఈ చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలో ఉన్న రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి బాట భూభారతి చట్టం రైతుల చుట్టం పై మండలంలోని రైతులకు, ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అమల్లోకి తీసుకువచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్ సదస్సులో పాల్గొన్న రైతులు ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రైతులు భూ సమస్యల సంబంధించిన పలు అంశాలను అధికారుల దృష్టికి తీసుకురాగా భూభారతి చట్టం ద్వారా వివిధ అంశాలను పరిష్కరించుకోవచ్చు నని ఆర్డీవో వివరించారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించిన కరపత్రాలను రైతులు ప్రజలకు అందజేశారు.ఈ అవగాహన సదస్సులో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ భూభారతి చట్టం భూ హక్కుల రికార్డులకు సంబంధించిన చట్టం అని పేర్కొన్నారు. గతంలో ఆర్ఓ ఆర్, కాస్రా పహానీ, వన్ బి, ధరణి ఉండేవని, ధరణి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఇవన్నీ కూడా రైతుల వ్యవసాయ భూములకు సంబంధించిన చట్టాలు అని పేర్కొన్నారు. భూ భారతి చట్టం ద్వారా వ్యవసాయ, వ్యవసాయే తర, ఆబాది భూములు కూడా రికార్డ్స్ తీసుకోవడానికి అవకాశం లభిస్తుందన్నారు. పాసుబుక్కులలో పేరు, భూ విస్తీర్ణం,సర్వే నెంబర్, ఇలా ఏవైనా తప్పులు దొర్లితే ధరణిలో సవరించుకునే వీలులేదని, కానీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టం ద్వారా రికార్డుల్లో చోటు చేసుకున్న తప్పులను సవరించుకునే అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. పెండింగ్ లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించుకునే అవకాశం భూభారతి చట్టం ద్వారా లభిస్తుందన్నారు.తహసీల్దార్ లకు మెజిస్ట్రేట్ అధికారాలు ఇప్పటికే ఉన్నాయని, నూతన చట్టం ద్వారా సివిల్ కోర్టు అధికారాలు కూడా వచ్చాయన్నా రు. భూభారతి చట్టం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని కాబట్టి సద్వినియోగం చేసుకోవాలన్నారు. తన నియోజకవర్గంలోని అతిపెద్ద రెవెన్యూ గ్రామాలలో వేలేరు ఒకటని పేర్కొన్నారు. వేలేరు రెవెన్యూ గ్రామం పరిధిలో ఎక్కువ గ్రామాలు ఉన్న దృష్ట్యా కలెక్టర్,అదనపు కలెక్టర్, ఆర్డీవో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టం భూభారతి ద్వారా మ్యుటేషన్, విరాసత్, భూములు అమ్మడం కొనుగోలు చేయడం లాంటివి చేసేందుకు సర్వే స్కెచ్ అనేది తప్పనిసరి అని, దీనిపై ప్రభుత్వం స్పష్టత వస్తుందన్నారు. సర్వే స్కెచ్ తప్పనిసరి చేయడం ద్వారా చాలా వరకు భూ సమస్యలు తగ్గుతాయన్నారు.నూతన చట్టం ద్వారా వివిధ రకాలైన భూ సమస్యలను పరిష్కరించుకునే అవకాశాన్ని కల్పించిందన్నారు.భూ సమస్యల సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే అప్పీలు చేసుకునేలా చట్టంలో ఉందన్నారు. పదిహేను రోజులలో భూభారతి ఆన్లైన్ పోర్టల్ లో అప్లికేషన్లు పెట్టుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లయితే దరఖాస్తు పెట్టుకోవాలని సూచించారు. వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ కోమి, ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక



**ములుగు ఏప్రిల్ 22 మనవార్త**
పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఐటిడిఏ ఏటూరు నాగారం కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు.గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని,ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు.4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు.ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధిపై ఉచితంగా వైద్య పరీక్షలు



**గంభీరావుపేట ఏప్రిల్ 22 మన వార్త ప్రతినిధి**
మండల కేంద్రంలో ని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత ఆదేశాల మేరకు మంగళవారం రోజున క్షయ, వ్యాధి గ్రస్తుల కుటుంబ సభ్యులకు సి.వై టిబి స్కిన్ పరీక్షలు జిల్లాలో మొదటిసారిగా లింగన్నపేట్, గంభీరావుపెట్ ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించారు. ఈ పరీక్ష లేటెంట్ టీబీ ఇన్ఫెక్షన్ కొరకు ఉపయోగపడుతుందని, ఈ పరీక్షలో పాజిటివ్ వచ్చిన వారికి ఉచితంగా 3 నెలలు పాటు టిబి ప్రివెంట్ థెరఫీ మందులు ఇస్తామన్నారు, కావున టీబీ అనుమానితులు ఈ పరీక్ష చేయించుకోవడం వలన టిబి వ్యాధి బారిన పడకుండాక్షయ వ్యాధి అరికట్టవచ్చిని మండల వైద్యధికారి డా. వేణు గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రమేష్, టిబి నోడల్ పర్సన్ అమరావతి, సీనియర్ టిబి ల్యాబ్ సూపర్వైజర్ కె.నాగరాజు, ల్యాబ్ టెక్నషియన్ వెంకటేష్, సతీష్, ఆశలు పాల్గొన్నారు.

# ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**నిజాంపేట(మన వార్త ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 22**
నిజాంపేట మండల పరిధిలోని నార్లపూర్ బుధవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాజా మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి,ఐకెపి సిసి లక్ష్మీ,చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసేలా ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.రైతులు దళారుల నమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు.రైతుకు వడ్ల ధర మద్దతు ఏ గ్రేడ్ ధాన్యానికి 2320, బ్రిగేడు కు సంబంధించి 2300 కేటాయించడం జరిగిందని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, గ్రామ కార్యదర్శి స్రవంతి, అధ్యక్షురాలు రేవతి, వివోఏలు రజిత,శ్యామల,ఫీల్డ్ అసిస్టెంట్ రవి,బోయిని చెంద్రం,నాగరాజు, శ్రీశైలం,లైన్ మెన్ వీరేశం, జగన్,నీలంబాబు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ సందర్శన..




**జమ్మికుంట, ఏప్రిల్ 22( మన వార్త ప్రతినిధి):**
రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ సందర్శనలో భాగంగా ఢిల్లీ సెంట్రల్ యూనివర్సిటీ నుండి రిసర్చ్ స్కాలర్స్ హర్షిత, రంజిని మంగళవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ల ను సందర్శిస్తున్నారు. రోజు జరిగే క్రయ విక్రయాలను పరిశీలించి విధి విధానాల గురించి మరియు కాటన్ ఉత్పత్తి గురించి, జీన్నింగ్ మిల్స్ గురించి వివరాలు తెలుసుకున్నారు.మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానంద%శీ%, వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి , పాలక వర్గం సభ్యులు, మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి అంగన్వాడీలో పోషణ పక్షం వేడుకలు



**జమ్మికుంట, ఏప్రిల్ 22 ( మన వార్త ప్రతినిధి ):**
పోషణ పక్షోత్సవాలలో భాగంగా పట్టణంలోని కొత్తపల్లి అంగన్వాడీలో పోషణ లోపం తగ్గించేందుకు తల్లులకు అవగాహన కార్యక్రమం మంగళవారం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా మిల్లెట్స్ ఫుడ్, చిరుధాన్యాలు, మనకు అందుబాటులో దొరికే ఆకుకూరలు,పండ్లు,పాలు అంగన్వాడిలో ఇచ్చే బాలామృతం,బాలామృతం ప్లేస్ తీసుకోవడం వలన బాలింతలకు లభించే పోషణ గురించి వివరించారు. చిరు ధాన్యాలతో సమతుల్య ఆహారం లభిస్తుందని చెప్పారు.పాలకూర, పల్లీలు,నువ్వులు,బెల్లం వంటివి తీసుకోవడం తల్లి బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని చెప్పారు.ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ అధికారులు, కొత్తపల్లి అంగన్వాడీ టీచర్ పి కవిత, డి సుమతి ,వీ సరోజన, టి రమాదేవి ,కే రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్ మన్నన్



**చిన్న శంకరంపేట(మన వార్త ప్రతినిధి నరేందర్) ఎప్పుడు 22**
చిన్న శంకరంపేట మండలంలోని జంగారై సొసైటీ ఆధ్వర్యంలో జంగారాయి, గవ్వల పల్లి, గ్రామాలలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను స్థానిక తహసిల్దార్ మన్నన్ పరిశీలించారు, కొనుగోలు చేస్తున్న వడ్లను పరిశీలించి లారీలలో రైస్ మిల్లులకు తరలిస్తున్న ధాన్యాన్ని ఆయన పరిశీలించారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా కొనుగోలు కేంద్రాల వద్ద ఇలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల కోసం అన్ని సదుపాయాలు కల్పించాలని నిర్వాహకులకు ఆయన సూచించారు.

# విలాసాగర్ బూరుగుపల్లి అంగన్వాడి సెంటరు లో పోషణ పక్షం వారోత్సవాలు




**-ఐసిడిఎస్ సూపర్వైజర్లు శంకరమ్మ నిర్మల అధ్వర్యంలో...**
**వేములవాడ, ఏప్రిల్ 22 (మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి)**
బోయినిపల్లి మండలం విలాసాగర్ బూరుగుపల్లి గ్రామం అంగన్వాడీ సెంటర్ల లో ఫోషణ పక్షం వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్వైజర్లు శంకరమ్మ నిర్మల కిశోరబలికలకు తాళ్లులకు పౌష్టిక ఆహారం తీసుకోవాలి ఇల్లలలో దొరికే పండ్లు ఆకుకూరలు కురగాయలు పప్పులు బెల్లం లాంటివి తీసుకుంటే కిశోర బాలికల్లో ఇచారు పిల్లలతో అనిసూచనలు మెరుగవుతుంది పిల్లలతో తల్లులతో ప్రతిజ్ఞ చేపించారు ఈ కార్యక్రమం ల్లో ప్రదాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ జ్యోష్ణరాణి శమంతకమణి స్వర్ణలత కార్యదర్శి ఎం శ్రీనివాస్ అంగన్వాడి టీచర్లు లక్ష్మీ రాజేశ్వరి వజ్రమ్మ శైలజ కవిత బూరుగుపల్లి అంగన్వాడి టీచర్లు పుష్పలత రాజేశ్వరి ఆశ వర్కర్లు భారతి గర్భిణి స్త్రీలు తల్లులు కిశోరబాలికలు పాల్గొన్నారు.

# చలో వరంగల్..27న కెసిఆర్ సభను విజయవంతం చేద్దాం..




**-బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు పిలిపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ఈ నెల 27 న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని భువనగిరి పట్టణ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రోజు జిల్లా పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డుల నుండి అధిక సంఖ్యలో నాయకులు , కార్యకర్తలు పాల్గొని వారి వారి సలహాలను , సూచలను ఇవ్వడం జరిగింది. అనంతరం సభను ఉద్దేశించి భువనగిరి మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఫైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడం జరిగిందని , మిషన్ భగీరథ , మిషన్ కాకతీయ , సాగునీటి ప్రాజెక్టులు , నూతన జిల్లాల ఏర్పాటు , నూతన కలెక్టరేట్ భవనాల నిర్మాణం ఈ విధంగా చెప్పుకుంటూ పోతే అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడం జరిగింది. అదేవిధంగా భువనగిరి నియోజక వర్గ ప్రజలకు కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ 10 సంవత్సరాలు కష్టపడటం జరిగింది..కానీ కాంగ్రెస్ నాయకుల మోసపూరిత హామీలకు ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం జరిగింది..కానీ 18 నెలల కాల వ్యవధిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకాన్ని మూట కట్టుకోవడం జరిగిందన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని గెలిపించు కుందాం..నేను మీ వెంటే ఉంటానని కార్యకర్తలకు హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా వరంగల్ లో జరిగే 25వ రజతోత్సవ సభలో కెసిఆర్ ని చూడడానికి..ఆయన మాటలు వినడానికి ప్రతి ఒక్కరూ రావడానికి సిద్ధంగా ఉన్నారని , మనమందరం కూడా వారిని వరంగల్ సభకు తరలించే విధంగా చూడాలని ఈ సభను విజయవంతం చేయవలసిందిగా మన వంతు కర్తవ్యాన్ని మనం అందరం కలిసికట్టుగా నిర్ణయించుకొని మన నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో సభకు ప్రజలను తరలించే విధంగా చూడాలని కార్యకర్తలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేశం , మాజీ మున్సిపల్ చైర్మన్లు పెంట నరసింహ , నువ్వుల ప్రసన్నా సత్యనారాయణ , మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య , బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ , బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి , మాజీ కౌన్సిలర్లు కాజా అజీముద్దీన్ , దిడ్డికాడి భగత్ నాయకులు కుశంగల రాజు , చెన్న మహేష్ , కడారి వినోద్ , తుమ్మల పాండు , చిక్కా ప్రభాకర్ గౌడ్, సుదగాని రాజు , సిద్దుల పద్మ , రత్నపురం పద్మ , బర్రె రమేష్ , ఎన్నబోయిన జాంగిర్ , తాడూరు బిక్షపతి , తాడం రాజశేఖర్ , ఇక్బాల్ చౌదరి , ఇస్మాయిల్ , ముజీబ్ , నాగు , పెంట నితీష్, నాగారం సూరజ్ , సైదులు , ఇండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర...




**-మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి..**
**ఇల్లంతకుంట ఏప్రిల్ 22 ( మన వార్తా ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలంలోని తిప్పాపురం,జంగంరెడ్డి పల్లె అనంతారం,రహీంఖాన్ పేట గ్రామలలో కాంగ్రెస్ నేత మండల ఇన్చార్జ్ సూర దేవరాజు ఆధ్వర్యంలో మంగళవారం రోజున నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమంలో బాగంగా చేపట్టిన రాజ్యంగా పరిరక్షణ యాత్రలో పాల్గొన్న నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.గ్రామలలో పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించిన కాంగ్రెస్ నాయకులు.అంబేద్కర్ వారసత్వం,విలువలను కాపాడటానికి దేశవ్యాప్తంగా గ్రామాలు,మండలంలో ఐక్యత సాధించడానికి ఈ పాదయాత్ర నిర్వహిస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు.పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ను,రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అవమానించిందని ఆరోపణ.రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారని మండిపడ్డ నాయకులు.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ నినాదంతో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం,అభివృద్ధి జోడెద్దుల బండిలా పరుగులు పెడుతున్నాయని తెలిపిన లీడర్లు.ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని పేర్కొన్న నేతలు.ఈ కార్యక్రమంలో మండల,మాజీ ఎంపీపీ,గుడిసె ఐలయ్య యాదవ్,ఐరెడ్డి మహేందర్ రెడ్డి,మనకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి,మహిళా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,మాజీ సర్పంచుల పోరం అధ్యక్షుడు చల్ల నారాయణ,మాజీ ఎంపీటీసీ పుష్పలత-నాగయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ రాజేశం,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బడుగు లింగం,కిషన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కేతిరెడ్డి నవీన్ రెడ్డి, మాజీ సర్పంచ్ చొప్పరి అశోక్,కాంగ్రెస్ నాయకులు వొల్లాల వెంకటేశం,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్,సింగరి శ్రీనివాస్,వొల్లల రాములు,మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్లు అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాత్రజుపల్లి అనుపురం అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్షం పక్వాడా ఉత్సవాలు



**వేములవాడ , ఏప్రిల్ 22 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ రూరల్ శాత్రజుపల్లి అంగన్వాడి సెంటర్లలో ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య మరియు సూపర్వైజర్ నిర్మల ఆదేశాల మేరకు శాత్రజుపల్లి అనుపురం అంగన్వాడి సెంటర్లలో పోషణ పక్ష ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించారు, మరియు చిన్న పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు పోషకాలు మరిము తక్కువ బరువుతో ఎక్కువ బలాన్ని ఇచ్చే ఆహార పదార్థాలు గురించి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే పిల్లల ఎదుగుదల తక్కువ ఉన్న వాళ్లకు బరువులు కొలతలు నిర్వహించారు పోషణ విలువ పదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారాన్ని పిల్లలతో పాటు గర్భిణీ స్త్రీలు బాలంతలు తీసుకోవాలి అని అంగన్వాడి టీచర్లు తెలిపారు కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు జి.అరుణ ఏం.లక్ష్మీనరసమ్మ .విమల ఉజ్వల తదితర టీచర్లు ఆశ వర్కర్లు హెల్త్ సిబ్బంది ఏఎన్ఎం రిబ్కా ఆశ వర్కర్లు వజ్ర వసంత గర్భిణి స్త్రీలు బాలింతలు ఆయలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# అవని జూనియర్ కాలేజీలో ఉద్యోగ అవకాశాలు




**కమలాపూర్ ఏప్రిల్ 22 (మన వార్త ప్రతినిధి ఏలిమి రాజు)**
స్థానిక భీమారం లోని అవని జూనియర్ కాలేజీలో స్టాఫ్ రిక్రూమెంట్ అనుభవజ్ఞులైన అధ్యాపకులను తీసుకోవలని మేనేజ్మెంట్ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతోటి విద్యను అందిస్తూ పూర్తి న్యాయం చేయాలనే లక్ష్యం తోటి ముందుకు వచ్చిన మేనేజ్మెంట్ అధునాతనమైన పద్ధతిలో విద్యను అందించడంలో అనుభవజ్ఞులు అయిన అధ్యాపక బృందాన్ని ఏర్పరుచుకోవాలని ఉద్యోగ అవకాశం కాలాన్ని వేయడం జరిగినది.ఈ సదవకాశాన్ని సీనియర్స్, జూనియర్స్, కొత్త క్రియేటివిటీ చేయాలనుకునే నూతనంగా వచ్చేవాళ్ళు, విద్యారంగంలో సేవ చేయాలనుకునే వారు అందరితోపాటు మాకు గుర్తింపు కలగాలనుకునేవారు వారి మంచి ఆలోచనలు సజెషన్స్ షేర్ చేసుకోవాలనుకునే వారు ఉద్యోగ అవకాశన్ని ఉపయోగించుకొవాలి.ఫ్యాకల్టీ తో సమానంగా కలిసి మేనేజ్మెంట్ కూడా పనిచేయాలని సంకల్పంతోటి అందరం సమానమే అంటూ డబ్బులు ఉంటేనే కాదు కష్టపడితేనే పైకి వస్తాము అనే అందరికీ తెలిసేలాగా కష్టపడదాం విజయాలను సాధిద్దాం మీరు మాతో మేము మీతో కలిసి నడుద్దాం అనే నినాదంతోటి ముందుకు వెళ్దాం ఇలాంటి భావాలు ఉంటే ఏ సమస్యలైనా సులభంగా దాటేస్తు ముందుకు వెళ్తాము అనే ఉద్దేశంతోటి మేనేజ్మెంట్ అందరికీ చేయూతను ఇవ్వాలనే పట్టుదలతో ఉంటూ సమ భావంతోటి కలిసి పనిచేసి విద్యార్థుల కష్టాలకు సొల్యూషనుగా మారి విద్యార్థులను విజేతలుగా నిలబెడుదాం.

# నేడు భూ భారతి పై అవగాహన సదస్సు...



**చిన్న శంకరంపేట,ఏప్రిల్ 22 (మన వార్తా ప్రతినిధి నరేందర్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ మన్నన్ సూచించారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని కి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజులు హాజరవుతున్నారని రైతులు ప్రజాప్రతినిధులు అవగాహన సదస్సుకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసిల్దార్ కోరారు,

# శ్రీ లక్ష్మి వెంకటేశ్వర దేవస్థానంలో శ్రవణ నక్షత్ర వేడుకలు



**కొడిమ్యాల: ఏప్రిల్ 22 (మన వార్త ప్రతినిధి శ్రీనివాస్ )**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోనీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం రోజున శ్రీ వెంకటేశ్వర స్వామి పుట్టినరోజు సందర్భంగా శ్రవణ నక్షత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, పూజారి నాగరాజు రమేష్ ఆధ్వర్యంలో గో పూజ,పల్లకి సేవ, భజన కార్యక్రమం నిర్వహించారు . అనంతరం అన్నప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన కలెక్టర్



**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

మంగళవారం రోజు ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు మొక్కలు నాటారు. కలెక్టర్ తో పాటుగా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి , జెడ్పీ సిఈఓ శోభారాణి , చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి , డిఆర్డిఓ నాగిరెడ్డి , ఎస్సి ఈడీ శ్యామ్ సుందర్ , బిసి వెల్ఫేర్ ఆఫీసర్ యాదయ్య , హౌసింగ్ పిడి శ్రీరాములు , ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1970 ఏప్రిల్ 22న మొదటి ధరిత్రీ దినోత్సవం జరిగిందని ఆరోజు దేశంలోని ప్రజలంతా ధరిత్రిని రక్షించుకునేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రమాణాలు చేస్తారన్నారు. తొలుత అమెరికాలో ప్రారంభమైన ఈ ఉత్సవం ఆ తర్వాత ప్రపంచ వ్యాపితమైందని ప్రజలలో మరింత అవగాహన కలిగించేందుకు ఎర్త్ డే నెట్వర్క్ ఏర్పడిందన్నారు. కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు తద్వారా భూమి రక్షింపబడుతుందని వాయు కాలుష్యాన్ని తగ్గించే దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యత తో మొక్కలు నాటాలన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన బెంద్రం



**-బి.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి..**

**ఇల్లంతకుంట ఏప్రిల్ 22 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని దాచారం,ఒగులపూర్ గ్రామాలలో ఆకస్మికంగా మరణించిన కుటుంబాలను మంగళవారం రోజున పరామర్శించిన బెంద్రం తిరుపతి రెడ్డి.ఒగులాపూర్ గ్రామంలో వికృతి అంతయ్య బల్వన్మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,దాచరాం గ్రామంలో ఎర్ర కరుణాకర్ అకస్మాత్తుగా చనిపోగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 50 కిలోల బియ్యం బస్తాలు బి.టి.ఆర్ ఫౌండేషన్ ద్వారా సహాయాలు అందజేసిన బెంద్రం తిరుపతి రెడ్డి. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ పేదలకు ఏ కష్టం వచ్చినా ఆపదొచ్చిన మీకు అండగా ఉంటూ సహాయలు చేస్తూనే ఉంటమన్నారు. ఈ సహాయ సేవాలలో ఫౌండేషన్ సేవా ప్రాతినిధులు బొల్లారం ప్రసన్న కుమార్,వికృతి లక్ష్మారెడ్డి,పెంటల వేణు,గజ్జల.శ్రీనివాస్,కంచి మహేందర్,ఉప్పుల జీవన్ రెడ్డి,పొన్నం.కృష్ణ,ఎల్లంకి శ్రీనివాస్,నరికే మహేందర్,జక్కుల.యాదగిరి,జక్కుల నరేష్ కంచి స్వామి,జక్కుల శివ,జక్కుల రామచంద్రం,దాసరి. రాకేశ్ ,శ్రీనివాసు,భూమేష్,అనిల్ తదితరులు పాలుగోన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి




**కమలాపూర్ ఏప్రిల్ 22(మన వార్త ప్రతినిధి ఏలిమి రాజు)**

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని రాములపల్లి(కన్నూర్) గ్రామానికి చెందిన వంటకాల రాంరెడ్డి అనే వ్యక్తి ఆనారోగ్య పరిస్థితి రీత్యా ఉప్పల్ ప్రాధమిక ఆరోగ్యకేంద్రం చికిత్స నిమిత్తం వెళ్లి తిరిగి వస్తుండగా పరకాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బస్టాండు దగ్గర బస్ డ్రైవర్ రాంగ్ రూట్లో వచ్చి ఎదురుగా వస్తున్న బైకును ఢీకొట్టడంతో బైక్ పై ఉన్న రాంరెడ్డి అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారాన్ని అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ హరికృష్ణ తెలిపారు. నిర్లక్ష్యంతో డ్రైవింగ్ చేసి ఒక మనిషి మరణానికి కారణమైన డ్రైవర్ కి తగిన శిక్షపడేలా చేసి తమ కుటుంబానికి న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు గ్రామస్తులు పరకాల - హుజూరాబాద్ రహదారిపై ధర్నా నిర్వహించారు.

# ప్రమాదవశాత్తు చెక్ డ్యాంలో పడి యువకుడి మృతి



**వీణవంక, ఏప్రిల్ 22, (మన వార్త విలేకరి) :**

ప్రమాదవశాత్తు చెక్ డ్యాంలో పడి యువకుడు దారా క్రాంతి కుమార్ (19) మృతి చెందాడు. బంధువులు, పొలుసులు తెలిపిన వివరాల ప్రకారం.. వీణవంక మండల కేంద్రానికి చెందిన దార క్రాంతి రాజ్ (19) అనే యువకుడు సోమవారం ఇంటినుండి వెళ్లి సాయంత్రం వరకు తిరిగి రాకపోయే సరికి తల్లి, బందువులు మంగళవారం ఉదయం వరకు ప్రతి చోట తిరిగి చివరికి చెక్ డ్యాం చుట్టూ పక్కల వేతుకుతుండగా చెక్ డ్యాం వద్ద నీటిలో యువకుడు తేలుతూ కనిపించడంతో, ఆ యువకుడిని ఒడ్డుకు తీసి చూడగా మృతి చెందిన యువకుడు దార క్రాంతి రాజ్ అని తల్లి గుర్తించింది. కాగా బాలుడు కాలకృత్యాలకు వెళ్లి ప్రమాదవశాత్తు జారీ పడి, ఈత రాక నీటిలో మునిగి చనిపోయినట్లు తెలుస్తున్నది ఎస్సై తోట తిరుపతి తెలిపారు. మృతుని తల్లి స్వప్న ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ప్రజల చెంతకు ప్రభుత్వం..భూ భారతితో సమస్యలకు పరిష్కారం...



**-పైలట్ ప్రాజెక్ట్ గా మండలానికి ఒక గ్రామం ఎంపిక..**


**-భూమికి భద్రత కల్పించనున్న భూ భారతి..**

**-సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పోంగులేటి శ్రీనివాస్ రెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఎన్నో ఏళ్లుగా లక్షలల్లో పేరుకు పోయిన భూ సమస్యలకు పరిష్కారం లభించనున్నదని రాష్ట్ర రెవెన్యూ , గృహనిర్మాణ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వలిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం పై అవగాహన కొరకు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షత వహించగా ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య , భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , నకిరికల్ శాసన సభ్యులు వేముల వీరేశంలు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూ , గృహనిర్మాణం , సమాచార , పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ సదస్సులో పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వర్గస్థులైన రోమన్ క్యాథలిక్ మత గురువు పోప్ ఫ్రాన్సిస్ కు నివాళులు అర్పించారు. తదనంతరం భూ భారతి కర పత్రాలను ఆవిష్కరించారు. సభ ప్రారంభానికి ముందుగా భూ భారతి (ఆర్ ఓ ఆర్ ) చట్టం పై జిల్లా కలెక్టర్ హనుమంతరావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఏర్పాటు చేసి చట్టంలోని ప్రతి ఒక్క అంశాన్ని సమగ్రంగా వివరించారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టాన్ని పటిష్టంగా అమలు పరిచేందుకు తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ మినహాయించగా మిగిలిన 32 జిల్లాలలో 4 జిల్లాలను పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసామని , ఆయా జిల్లాలలో జిల్లాకు ఒక మండలము ఎంపిక చేసి భూ భారతి (రికార్డ్స్ ఆఫ్ రైట్స్) చట్టం అమలు చేస్తున్నామన్నారు. భూశభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని , చట్టం అమలు పరిచేందుకు తహసీల్దార్ లు రెవెన్యూ సిబ్బందితో గ్రామాలకు వస్తారని , దరఖాస్తు స్వీకరించడమే కాకుండా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారని , లేని పక్షంలో ఆర్డీఓ కు అప్పీల్ చేసుకోవచ్చునని , అప్పటికీ పరిష్కారం కాకపోతే కలెక్టర్ ను కలవాల్సి ఉంటుందన్నారు. సమస్య జటిలం అయితే ఆపై ట్రిబ్యునల్ పరిష్కరిస్తుందన్నారు. ఇకపై భూముల సర్వే నెంబర్లు నమోదు చేయడమే కాకుండా , సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయించి మ్యాపులతో సహా భూ రికార్డులలో నమోదు చేస్తూ , కంప్యూటరీకరణ చేస్తామని ,భూ భద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్ర పరుస్తామన్నారు. భూ సమస్యలు ఇకపై ఉండవన్నారు. అనంతరం మంత్రికి శాలువాలను కప్పి చిత్ర పటాలను అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆవేజ్ చిస్తీ , భువనగిరి మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు , వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్ , ఆర్డీఓ లు కృష్ణారెడ్డి , శేఖర్ రెడ్డి , ప్రజా ప్రతినిధులు , జిల్లా అధికారులు , రైతులు తదితరులు పాల్గొన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారి కార్యాలయం భువనగిరి వారిచే జారీ చేయనైనది.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక




**-రాష్ట్ర రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..**

**-ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి..**

**-యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ , సమాచార , గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళ వారం రోజు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి , పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ , హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు , భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు. ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి౦3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడత లలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని , రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్ , డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25 శాతం రాయితీని అందించామని , దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25 శాతం రాయితీ గడువు పొడిగింపు ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి , ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమ బద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. వీసీ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ..ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ , వెరిఫికేషన్ ప్రక్రియ వేగవంతం కావాలని తెలిపారు ఈ వీడియో కాన్ఫెరెన్స్ లో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి , డిఆర్డిఓ నాగిరెడ్డి , ఎస్సి ఈడీ శ్యామ్ సుందర్ , బిసి వెల్ఫేర్ ఆఫీసర్ యాదయ్య , హౌసింగ్ పిడి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ళందకుంట దేవాలయ బ్రహ్మోత్సవాల హుండీ లెక్కింపు



**-గత సంవత్సరం కంటే 2 లక్షల 94 వెలు ఎక్కువ ఆదాయం...**

**జమ్మికుంట/ ఇళ్ళందకుంట,ఏప్రిల్ 22( మన వార్త ప్రతినిధి):**

అపర భద్రాద్రి గా పేరుగాంచిన కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఇళ్ళందకుంట దేవాలయ బ్రహ్మోత్సవాలు హుండీని కరీంనగర్ డివిజన్ దేవాదాయ ధర్మాదాయ శాఖ సత్యనారాయణ పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వహణాధికారి సుధాకర్, రెనో రేషన్ చైర్మెన్ ఇంగిలే రామారావు,కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం లెక్కించారు. 20 లక్ష 69 వేల 829 నగదు,225 అమెరికా డాలర్లు,15 అరబ్ డీర్ హామ్స్,ఒకటి కోవైట్ డినర్,ఐదు చైన్స్ యూనన్,1000 జపాన్ యెన్స్ కానుకల రూపంలో భక్తులు హుండీలో వేసినట్లు కమిటీ తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రూ 2 లక్షల 94 వేల 257 ఎక్కువగా ఆదాయం సమకూరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో ఆలయ అర్చకులు,సిబ్బంది, మడిపేల్లి వాలంటీర్లు, శ్రీ రాజరాజేశ్వరి సేవా సభ్యులు,ధర్మకర్తలు పరమేశ్వర్,రవికిరణ్,గోపాల్ రెడ్డి ,మలేష్,కిషన్ రెడ్డి, లావణ్యశ్రీనివాస్ ,చిరంజీవి,రామ్ రెడ్డి,నాగరాజు,మధుకర్ రెడ్డి,నారాయణ రెడ్డి,రాజేందర్,తిరుపతి రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

# పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం...

**జమ్మికుంట, ఏప్రిల్ 23( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణ ప్రజల, స్థానిక నేతల సహకారంతో జమ్మికుంట మున్సిపాలిటీ ఆస్తి పన్ను వసూలు చేయడంలో ఇప్పటికీ ముందు వరుసలో నిలిచామని, అందులో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీని సుందరంగా, స్వచ్ఛ జమ్మికుంటగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్.ఓ.ఆర్ బ్రిడ్జి పై ఏర్పాటు చేసిన స్ట్రిప్ లైట్ లను కమిషనర్ మహమ్మద్ అయాజ్, మేనేజర్ రాజిరెడ్డి, ఏఈ నరేష్, టి.పి.ఓ శ్రీధర్, మున్సిపల్ శానిటరీ ఇనస్పెక్టర్ సదానందం లతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో వరుస రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పట్టణ నడిబొడ్డున గల ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఉన్న పోల్స్ లకు లైట్ ఫిట్టింగ్ తో పాటు పోల్స్ కు స్ట్రిప్ లైట్లను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. పట్టణ సుందరీకరణకు పట్టణ వాసులతో పాటు స్థానిక నేతలు, మీడియా మిత్రుల సహకారం ఎంతో ఉందన్నారు. పట్టణంలో కొనోకర్పస్ చెట్లను తొలిగించామని, పట్టణంలో లైటింగ్ పనులు మొదలైందని, వారం రోజుల్లో లైటింగ్ పనులు పూర్తి చేస్తామన్నారు. పట్టణంలో పారిశుద్య పనులు, సుందరీకరణ పనులకు సహకరిస్తున్న పట్టణ ప్రజలు, స్థానిక నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. 5 శాతం రిబేట్ లో కూడా జమ్మికుంట మున్సిపాలిటీ 151మున్సిపాలిటీలలో ముందు వరుసలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం..



**-వారం రోజుల్లో పట్టణంలో లైటింగ్ పనులు పూర్తి చేస్తాం..**

**-మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్..**

**జమ్మికుంట, ఏప్రిల్ 23( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణ ప్రజల, స్థానిక నేతల సహకారంతో జమ్మికుంట మున్సిపాలిటీ ఆస్తి పన్ను వసూలు చేయడంలో ఇప్పటికీ ముందు వరుసలో నిలిచామని, అందులో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీని సుందరంగా, స్వచ్ఛ జమ్మికుంటగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్.ఓ.ఆర్ బ్రిడ్జి పై ఏర్పాటు చేసిన స్ట్రిప్ లైట్ లను కమిషనర్ మహమ్మద్ అయాజ్, మేనేజర్ రాజిరెడ్డి, ఏఈ నరేష్, టి.పి.ఓ శ్రీధర్, మున్సిపల్ శానిటరీ ఇనస్పెక్టర్ సదానందం లతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో వరుస రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పట్టణ నడిబొడ్డున గల ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఉన్న పోల్స్ లకు లైట్ ఫిట్టింగ్ తో పాటు పోల్స్ కు స్ట్రిప్ లైట్లను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. పట్టణ సుందరీకరణకు పట్టణ వాసులతో పాటు స్థానిక నేతలు, మీడియా మిత్రుల సహకారం ఎంతో ఉందన్నారు. పట్టణంలో కొనోకర్పస్ చెట్లను తొలిగించామని, పట్టణంలో లైటింగ్ పనులు మొదలైందని, వారం రోజుల్లో లైటింగ్ పనులు పూర్తి చేస్తామన్నారు. పట్టణంలో పారిశుద్య పనులు, సుందరీకరణ పనులకు సహకరిస్తున్న పట్టణ ప్రజలు, స్థానిక నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. 5 శాతం రిబేట్ లో కూడా జమ్మికుంట మున్సిపాలిటీ 151మున్సిపాలిటీలలో ముందు వరుసలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# మిస్సింగ్ కేసును ఛేదించిన పోలీసులు..



**జమ్మికుంట, ఏప్రిల్ 22( మన వార్త ప్రతినిధి):**
ఇంట్లో నుంచి వెళ్ళిపోలిన వ్యక్తి ని పట్టుకొని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పట్టణ సీఐ రవి ఒక ప్రకటనలో తెలిపారు. సిఐ వివరాల ప్రకారం జమ్మికుంట మున్సిపల్ పరిధి మోత్కులగూడెం కు చెందిన పొనగంటి రవికుమార్ ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపానికి గురై ఇంట్లోనుంచి వెళ్లిపోయాడని రవికుమార్ భార్య దివ్య ఈ నెల 10న పోలీసులకు ఫిర్యాదు చేయగా, మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.పొనగంటి రవికుమార్ ఇంట్లో నుండి వెళ్లిపోయి జమ్మికుంట నుండి హైదరాబాద్ కు వెళ్లి అక్కడ నుండి కడపకు వెళ్లి కడపలోని కాశీనాయన ఆశ్రమంలో 11 రోజులు ఉండి తర్వాత తన భార్య పిల్లలు గుర్తుకు వచ్చి అక్కడి వారి ఫోన్ తో తన భార్యకి ఫోన్ చేయగా, ఈ విషయం ఫిర్యాదురాలు తెలుపగా ఫోన్ నెంబర్ యొక్క లొకేషన్ ద్వారా అడ్రస్ కనుకొనగా నంద్యాల అని తెలిసింది. ఫిర్యాదురాలి కుటుంబ సభ్యులతో కలిసి నంద్యాలకు వెళ్లి మిస్సింగ్ అయిన పొనగంటి రవికుమార్ ను తీసుకొని వచ్చి పోలీస్ స్టేషన్లో తన కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సిఐ తెలిపారు.

## గంటల వ్యవధిలోనే విద్యార్థి ఆచూకీ ఛేదించిన వేములవాడ పోలీసులు



**-ఈశ్వర్ అనే విద్యార్థిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పచెప్పిన పోలీసులపై ప్రశంసల వర్షం....**

**వేములవాడ ఏప్రిల్ 22 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
వేములవాడ పట్టణం బద్దీ పోచమ్మ వీధి కి చెందిన తుమ్మనపెల్లి ఈశ్వర్ అనే యువకుడు అదృశ్యం అయ్యాడు. అయితే ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయ్యేడనే మనస్థాపానికి గురై ఇంటి నుండి వెళ్లిపోయినట్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు...కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టి గంటల వ్యవధిలోనే విద్యార్థి ఆచూకీ కనుకొన్న వేములవాడ పోలీసులపై ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు..


# మెగా ఛాంపియన్ షిప్ 2025 రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలను విజయవంతం చేయాలి



**-జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం...**

**జమ్మికుంట, ఏప్రిల్ 22( మన వార్త ప్రతినిధి):**
తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ ఆధ్వర్యంలో రిథమ్ డ్యాన్స్ అకాడమీ వారు నిర్వహిస్తున్న మెగా ఛాంపియన్ షిప్ 2025 పోటీలను విజయవంతం చేయాలని జమ్మికుంట వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు. మంగళవారం రోజున స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రోగ్రాం కి సంబంధించిన పోస్టర్ తో పాటు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ ఈనెల 26 27 తేదీలలో జమ్మికుంట పట్టణం డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు క్లాసికల్, వెస్ట్రన్, జానపదం, మిమిక్రీ మరియు పాటల పోటీలను ఈ ప్రాంత కళాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జమ్మికుంట ప్రాంతంలో ఇంత పెద్ద గొప్ప ప్రోగ్రాంని ఏర్పాటు చేసిన తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ ను ఈ సందర్భంగా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, గ్రౌండ్ మాస్టర్ కలేగుర సంతోష్, ఆర్గనైజర్ చంటి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



**గజ్వేల్ ఏప్రిల్ 22 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
వరంగల్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 27న జరగనున్న రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ యూత్ వింగ్ నాయకులు జుబేర్ పాషా అన్నారు మంగళవారం సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలో టిఆర్ఎస్ యూత్ వింగ్ నాయకుడు ఫౌండేషన్ చైర్మన్ జుబేర్ పాషా మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో జరగబోయే బి ఆర్ ఎస్ రజతోత్సవ సభకు పెద్ద రావాలని తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. 17 నెలల కాంగ్రెస్ పాలన పై ప్రజలు విశ్వాసం కోల్పోయారని, రేవంత్ పరిపాలనపై ప్రజలు విసుగు చెందారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ లేని లోటును ప్రజలు గుర్తించారని, రాష్ట్రంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తిగా రైతు రుణమాఫీ చేయలేదని, రైతు భరోసా ఇవ్వలేదని, కళ్యాణ లక్ష్మి తులం బంగారం అని చెప్పి ఎక్కడా కూడా ఇచ్చిన దాఖలాలు లేవని, నిరుద్యోగులకు క్యాలెండర్ అని చెప్పి ప్రస్తుతం ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా ప్రజా పాలన సమయాన్ని వృధా చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. గత పది సంవత్సరాల కెసిఆర్ పరిపాలనలో ప్రజలు రైతులు సుఖసంతోషాలతో ఉన్నారని అన్నారు. ప్రతినిత్యం ప్రజల కోసం, రైతుల కోసం ఆలోచించిన మనసున్న నాయకులు కెసిఆర్ మాత్రమేనని గుర్తు చేశారు వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరగబోయే బిఆర్ఎస్ రజతోత్సవ సభలో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మహాముని కళ్యాణ మహోత్సవం



**గజ్వేల్ ఏప్రిల్ 22, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం సింగటం గ్రామంలోశ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తుండగా, మంగళవారం అమ్మవారికి బోనాల సమర్పణ, శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మహాముని కళ్యాణ మహోత్సవం, బోనాలు , ఓడి బియ్యం సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లి ఆలయ సముదాయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, అమ్మవారి నామ స్మరణతో మార్మోగింది. అలాగే పోతరాజుల విన్యాసం, శివసత్తుల జోష్యం విశేషంగా ఆకట్టుకోగా, పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు గౌడ సంఘం ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు తునికి ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ దేవతలను పూజిస్తే అంతా మంచే జరుగుతుందని, రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా లోక కళ్యాణార్థమై ప్రతి ఏటా జాతర మహోత్సవాలు, వార్షికోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

# ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక దృష్టి...



**-పలు ప్రాంతాలను పరిశీలించిన పోలీసులు, సంబంధిత అధికారులు...**

**వేములవాడ ఏప్రిల్ 22 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా వేములవాడ పట్టణ పోలీస్ మరియు ఆర్%డ%బి వారి పర్యవేక్షణలో వేములవాడ నంది కమాన్ చౌరస్తా నుండి ఆరెపల్లి (కోదురుపాక బ్రిడ్జి) వరకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండెందుకు మూల మలుపుల వద్ద ఇండికేషన్ లైట్లను, సూచిక బోర్డులను ఏర్పాటు చేయుటకు వేములవాడ పట్టణ ఎస్ ఐ రమేశ్, ట్రాఫిక్ ఎస్ ఐ రాజు, ఆర్%డ%బి ఈఈ వెంకట రమణయ్య, డి ఈ సత్తయ్య స్థలాలను పరిశీలించారు.